భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

11, డిసెంబర్ 2025, గురువారం | భారత్ సమాచార్

# మోడల్ స్కూల్‌లో మట్టి నమూనాలపై అవగాహన



**భారత్ సమాచార్, కర్నూలు జిల్లా**: మద్దికేర శివారులోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్షల ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు పత్తికొండ మండల వ్యవసాయాధికారి రవి తెలిపారు. కర్నూలు భూసార పరిశీలనా కేంద్రం నుంచి వచ్చిన వ్యవసాయ విస్తరణ అధికారులు అసిఫ్ బాషా, శ్రీనివాసరాజు 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. భూసార పరీక్షల ద్వారా పంటకు అవసరమైన సరైన ఎరువుల మోతాదును తెలుసుకోవచ్చని, దీనివల్ల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ప్రత్యక్ష డెమో ద్వారా మట్టి నమూనా సేకరణ విధానాన్ని విద్యార్థులకు నేర్పించారు. పంట అవశేషాలను కాల్చకుండా ఎరువులుగా మార్చుకోవాలని సూచించారు.

© 2025 Bharath Samachar